# క్రొత్త నిబంధన ఉత్తరాలు

## సంఘాలకు మరియు నాయకులకు సూచనలిస్తూ అపొస్తలులు ఉత్తరాలు వ్రాశారు


పిల్లలకు బోధించేవారు L2a పాఠాన్ని చదవాలి

**1. వాక్యం బోధించడానికి ప్రార్థనా పూర్వకంగా సిద్ధపడండి :**

**ప్రార్థన :** "యేసు ప్రభువా నీవు నీ బిడ్డలనెంతో ప్రేమిస్తున్నావు. నీ అపొస్తలులు వ్రాసిన ఉత్తరాలు వారు చదివి అర్థం చేసుకోవాలనీ మరియు వాటిలోని వాక్యానికి లోబడాలని నీవు కోరుతున్నావు వారికి ఈ విషయంలో నేను తోడ్పడునట్లు సహాయం చేయి ఆమెన్"

యేసు ఎన్నుకొని పిలిచిన ఐదుగురు అపొస్తలులు విశ్వాసులకు మరియు వారి నాయకులకు ఉత్తరాలు వ్రాశారు అవి మన కొరకు బైబిల్‌లోని క్రొత్త నిబంధనలో భద్రపర్చబడ్డాయి.

ఆ అపొస్తలులు ఎవరంటే యాకోబు, పేతురు, యోహాను, యూదా మరియు పౌలు. వారందరూ యేసును చూశారు. వారు క్రీస్తు తర్వాత మొదటి శతాబ్దంలో ఆ ఉత్తరాలు వ్రాశారు. ఆ ఉత్తరాలను "పత్రికలు" అని కూడ అంటారు.



**యాకోబు :** యేసు యొక్క సహోదరుడు, యేసునందు విశ్వాసముంచాడు. మరియు యెరూషలేంలోని ఇతర విశ్వాసులను నడిపించాడు రోమా సామ్రాజ్యమంతటా చెదిరిపోయిన ఇశ్రాయేలు జనాంగంలోని పన్నెండు గోత్రాలకు చెందిన యూదా క్రైస్తవులకు అతడు పత్రిక వ్రాశాడు. దేవుని వాక్యం విని ఏం చేయాలో యాకోబు 1:22లో మనం చూడవచ్చు.

**పేతరు :** చేపలుపట్టే వృత్తివదిలి తన్ను వెంబడించమని యేసు పిలిచినప్పుడు అతడు యేసు శిష్యుడయ్యాడు. అందరి ముందు యేసును ఎరుగనని చెప్పినా, ఆ తర్వాత పశ్చాత్తాపపడి, యాకోబుతో కలిసి యెరూషలేంలోని విశ్వాసులను నడిపించాడు. రోమా సామ్రాజ్య మంతా చెదిరిపోయిన క్రైస్తవులకు అతడు రెండు ఉత్తరాలు వ్రాశాడు. ఎన్ని శ్రమలు కలిగినా విశ్వాసంలో నిలిచి ఉండమని బోధించాడు. యేసు కొరకు శ్రమలననుభవించేవారి కొరకు దేవుడేమి వాగ్దానం చేశాడో 1 పేతురు 5:10లో చూడవచ్చు.

**యోహాను :** యేసు అతన్ని పిలిచే వరకు, అతడు బాప్తీస్మమిచ్చు యోహానును వెంబండించాడు. అతడు యేసునెంతో ప్రేమించాడు మరియు దేవుని ప్రేమించాలని అలాగే ఒకరినొకరు ప్రేమించుకోవాలని బోధించాడు. అతడు తన మొదటి ఉత్తరాన్ని క్రైస్తవులందరికీ వ్రాశాడు. మరి రెండు ఉత్తరాలను సంఘ నాయకులకు వ్రాశాడు. అతడు తన మొదటి ఉత్తరం వ్రాయడానికి రెండు కారణాలు 1 యోహాను 1:4 మరియు 5:13లలో చూడవచ్చు.

**యూదా :** యాకోబువలె ఇతడు కూడ యేసు సహోదరుడు మరియు యెరూషలేంలో నాయకుడయ్యాడు. అబద్ధ బోధకులు విశ్వాసులను మోసగించి వారిలో కొందరిని దుష్ట ప్రవర్తన వైపు మళ్ళిస్తున్నారని హెచ్చరించడానికి యూదా ఒక పత్రిక వ్రాశాడు. అతడు పత్రిక వ్రాయడానికి కారణం యూదా 1:3లో చూడవచ్చు.

**పౌలు :** (తార్సువాడైన సౌలు) దర్శనం ద్వారా యేసు ప్రభువుచేత అపొస్తలుడుగా నియమించబడ్డాడు. రోమా

సామ్రాజ్యంలోని అనేక పట్టణాలలో నివసించే అన్యజనాంగంలోకి యేసు ప్రభువు అతన్ని పంపించాడు. పౌలు రోమీయులకు, కొరింథీయులకు, గలతీయులకు, ఎఫెసీయులకు, ఫిలిప్పీయులకు, కొలస్సియులకు, థెస్సలొనీకయులకు మరియు క్రొత్త నాయకులైన ఫిలెమోను, తిమోతి, తీతులకు వ్రాసిన పత్రికలు క్రొత్త నిబంధనలో భద్రపర్చబడ్డాయి. పాత నిబంధన కాలపు జంతుబలుల వైపు మరల కుండా మెస్సయ్యా అయిన యేసునందే విశ్వాసముంచమని యూదులకు చెప్పడం కొరకే పౌలు హెబ్రీయులకు పత్రిక వ్రాసి ఉండవచ్చు. పౌలు కొరింథీయులకు పత్రిక వ్రాయడానికి గల కారణం తెలుసుకోవాలంటే 1 కొరింథి 4:14 చూడండి.

అపొస్తలులు గ్రీకు భాషలో వ్రాశారు. అది ఆ రోజులలో చదవడానికి వీలుండేది, వారు ఇంకా అనేక ఉత్తరాలు వ్రాశారు. కాని అవి క్రొత్తనిబంధనలో చేర్చబడలేదు. విశ్వాసులు వారి ఉత్తరాలను తిరిగి వ్రాసి ఇతరులకు పంపేవారు (కొలస్సి 4:16 చూడండి)



ఏయే పట్టణాలకు ఉత్తరాలు వ్రాయబడ్డాయో దిగువ ఇవ్వబడిన పటంలో ఉన్నాయి.

**2. మీ తోటిపనివారితో కలిసి రాబోయే వారం కొరకు కార్యక్రమాలు రూపొందించుకొండి.**

- తరచుగా మీరు దర్శించే విశ్వాసుల మరియు సంఘాల జాబితా తయారు చేయండి.
- వారు మీ వద్ద నుండి నేర్చుకోవల్సిన విషయాలేవో కలిసి చర్చించండి.
- వారిలో ఒక్కొక్కరి కొరకు ప్రార్థించండి.
- వారిని ప్రోత్సహించడానికి పౌలువలె వారికి ఉత్తరాలు వ్రాయండి. అందరూ ఉత్తరంపై సంతకాలు చేయండి.

**3. మీ తోటి పనివారితో కలిసి రాబోయే ఆరాధనా కార్యక్రమాన్ని రూపొందించుకొండి.**

క్రొత్త నిబంధనలోని పత్రికలు వ్రాయబడడానికి గల కారణాలు ఈ పాఠం మొదటి భాగం నుండి వివరించండి. యేసు ఇచ్చిన ఆజ్ఞలకు క్రైస్తవులు ఏ విధంగా విధేయులయ్యారో అదే విధంగా అపొస్తలులిచ్చిన ఆజ్ఞలకు కూడ విధేయులయ్యారు.

పత్రికలలో తమ కిష్టమైన వాక్యభాగాలను విశ్వాసులు కంఠత చెప్పేలా చూడండి.

పిల్లలు తాము సిద్ధపర్చుకొన్న నాటికను ప్రదర్శించేలా చూడండి, ప్రశ్నలడిగేలా ప్రోత్సహించండి.

పౌలు ఏయే పట్టణాలోని వారికి ఉత్తరాలు వ్రాశాడో తెలిపే పటాన్ని చూపించండి.




యాకోబు. పేతురు, యోహాను, యూదా మరియు పౌలుల పాత్రలను ఐదుగురు పెద్దవారు ధరించాలి. మిమ్ములను మీరు క్రింద తెలిపిన విధంగా పరిచయం చేసుకొండి. ఆ తర్వాత మొదటి భాగంలో మిమ్మల్ని గూర్చి (అంటే పాత్రల గురించి) చెప్పబడిన విషయాలు వివరించండి.

**యాకోబు :** నేను యాకోబును. మన ప్రభువైన యేసుక్రీస్తు యొక్క రక్తం పంచుకొని పుట్టిన సోదరున్ని. యెరూషలేంలోని విశ్వాసులకు నాయకునిగా ఉండి, మన ప్రభువైన యేసుక్రీస్తు యొక్క నూతన నిబంధన ద్వారా లభించే ఉచిత కృపయందు నమ్మకముంచడానికి బదులుగా పాతనిబంధన విధులను అనుసరించడానికే ఇష్టపడే యూదా క్రైస్తవులతో నిరంతరం పోరాడాను.

**పేతురు :** నేను పేతురును. చేపలుపట్టడం నా వృత్తి. మెస్సయాను గూర్చి చేయబడిన వాగ్దానాలన్ని యేసు నెరవేర్చాడని నేను గ్రహించాను. కైసరయ పట్టణంలో యూదేతర విశ్వాసులపైకి పరిశుద్ధాత్మ దిగిరావడం నేను చూశాను. అదెంతో అద్భుతం! అయితే అది యెరూషలేంలోని యూదులలో ఎన్నో ప్రశ్నలను లేవనెత్తింది.

**యోహాను :** నేను యోహానును. స్వయంగా నా కళ్ళతో చూసిన విషయాలను అందరూ తెలుసుకోవాలన్న ఉద్దేశంతో నేను వ్రాశాను. యేసు బాప్తీస్మం పొందినప్పుడు పరిశుద్ధాత్మ పావురంవలె ఆయన పైకి దిగిరావడం చూశాను. మరియు తండ్రియైన దేవుడు ఆకాశం నుండి మాట్లాడడం విన్నాను. యేసు మరణం నుండి తిరిగి లేచిన తర్వాత కూడ చూశాను.

**యూదా :** నేను యూదాను. నేను కూడ గలిలయలో యేసుతో పాటు పెరిగిన ఆయన సోదరున్నే. ఆయన అద్భుతాలను, సూచన క్రియలను చేస్తున్నప్పుడు ప్రారంభంలో ఆశ్చర్యపోయాను. నజరేతులోని ఇతరులవలె నమ్మడం నాకూ కష్టమయ్యింది కాని ఆయన మాట్లాడిన మాటలనుబట్టి మరియు ఆయన చేసిన పనులను బట్టి ఆయన దేవుని కుమారుడని తర్వలోను గ్రహించగలిగాను.

**పౌలు :** నేను అపోస్తలుడైన పౌలును. నేనొక నిష్ఠగల పరిసయ్యుడను. యేసును విశ్వసించిన వారందరిని ద్వేషించాను నేను దమస్కు మార్గంలో ప్రయాణిస్తుండగా యేసు తన్ను తాను నాకు ప్రత్యక్షపర్చుకొనే వరకు క్రైస్తవులందరిని క్రూరంగా హింసించాను. ఆయన మహిమను కన్నులారా చూడడంవల్ల చాలా కాలం చూపును కోల్పోయాను. ఇప్పుడు నేను కేవలం ఆయననే సేవిస్తున్నాను.

**ప్రభురాత్రి భోజనం** అన్వయింపచేయడానికి 1 యోహాను 1:7–10 వరకు చదవండి. ప్రభురాత్రి భోజంలో పాలుపుచ్చుకొనక ముందు, మన పాపాలను అతి పరిశుద్ధుడైన వాని ముందు ఒప్పుకొంటామని వివరించండి. ఎందుకంటే ఆయన మన ప్రభువైన యేసుక్రీస్తు యొక్క శక్తిగల మరియు శుద్ధిచేయగల రక్తము ద్వారా మన పాపాలను కడిగివేస్తాడని మనకు తెలుసుకాబట్టి.

విశ్వాసులు తను అనుభవంలో అపొస్తలుల ఉత్తరాలలోని బోధనలను అనుసరించడంవల్ల కలిగిన ఆశీర్వాదాలను గూర్చి స్తుతి పూర్వకంగా సాక్ష్యమివ్వాలి.

అందరు కలిసి **1 యోహాను 2:12–13 కంఠస్థం చేయండి.** ఇద్దరు ముగ్గురు కలిసి చిన్నచిన్న గుంపులుగా విడిపోయి ఈ పాఠంలో క్రొత్త నిబంధనలోని ఉత్తరాలను గూర్చి నేర్చుకొన్న సత్యాలను చర్చించాలి అభ్యాస కార్యక్రమాలను నిర్ధారించుకొని ఒకరినొకరు ప్రోత్సహించుకోవాలి.

Copyright © 2004 by Paul-Timothy. May be freely copied. Download from www.Paul-Timothy.net